క్లుప్తంగా

వైఎస్సార్ జయంతికి ఘనంగా ఏర్పాట్లు

పెనగలూరు : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జన్మదిన వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం 9 గంటలకు ముందుగా చక్రంపేటతోపాటు పెనగలూరులోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకంతో పాటు సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వెంకయ్య స్వామికి పూజలు



పూజలందుకున్న వెంకయ్యస్వామి

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని వెంకయ్య స్వామి ఆలయంలో గురువారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

లయన్స్ క్లబ్‌కు నూతన కార్యవర్గం



నూతన కమిటీకి ఎన్నికైన సభ్యులు

రాయచోటి అర్బన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్‌కు 2023 – 2024 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.ఎస్.హరినాథ రెడ్డి, మాజీ అధ్యక్షుడు షేక్ మహమ్మద్‌లు తెలిపారు. గురువారం మధ్యాహ్నం వారు విలేకరులతో మాట్లాడుతూ క్లబ్ నూతన అధ్యక్షుడిగా కె.నిర్మల్ కుమార్, కార్యదర్శిగా షేక్ ఇందాద్ అహమ్మద్, కోశాధికారిగా హరీష్ చంద్‌లను ఎన్నుకున్నారు.

ప్రతి రైతుకు సాగుసాయం అందించండి



మాట్లాడుతున్న రైతు నేత రంగారెడ్డి

గాలివీడు : తెలంగాణ ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10వేలు సాగు సాయాన్ని అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు రూ.2.45లక్షలు రుణ భారంతో ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని, రైతకు నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.

అంకితభావంతో పని చేయండి

గాలివీడు : ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని గాలివీడు మండలం 1,2 నూతన విద్యాధికారులు నాగరాజు, శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిచయ వేదికలో ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకొని నూతన పద్ధతుల్లో ఉపకరణాలను రూపొందించి బోధించాలన్నారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్‌ట్యాక్స్ లేని వాహనాలపై చర్యలు



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎంవీఐ వినోద్‌కుమార్

రాజంపేట : రోడ్ ట్యాక్స్ లేని వాహనాలపై చర్యలు తీసుకుంటామని రాజంపేట ఎంవీఐ వినోద్‌కుమార్ హెచ్చరించారు. గురువారం రైల్వేకోడూరులో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. రోడ్‌ట్యాక్స్ కట్టని వాహనదారులకు రూ.1.50 లక్షలు జరిమానాలు విధించామన్నారు. కార్యక్రమంలో ఏఎంవీఐ అజయ్‌కుమార్, రవాణా శాఖ పోలీసులు రామాంజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ఆశయం

- ఉత్సాహంగా సాగుతున్న జగనన్న సురక్ష
- సమస్య తెలిపిన వెంటనే ఉచితంగా సర్టిఫికెట్ల మంజూరు
- ఏళ్లుగా ఉన్న సమస్యలు సైతం పరిష్కారం



ఓబులవారిపల్లె : ధృవీకరణ పత్రాలను అందిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల

ఓబులవారిపల్లె : రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం బూడిదపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డిలు పాల్గొన్నారు. ప్రభుత్వవిప్ కొరముట్ల మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే సీఎం జగన్ ఆశయమని పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లారెడ్డి, ఎంపీడీఓ విజయారావు, ఎంపీటీసీ పైడి గిరినాయుడు, ఏఓ మల్లిక, సర్పంచ్ నారాయణ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల వ్యవస్థ ఆదర్శం

పెనగలూరు : గ్రామీణ ప్రాంతాలలో వలంటీర్లు ఆదర్శవంతమైన వ్యవస్థగా మారిందని తహసీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. గురువారం నల్లపరెడ్డిపల్లి, అనంతంపల్లి సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. నల్లపరెడ్డిపల్లిలో 167 కుల, 167 ఆదాయ, అనంతంపల్లిలో 77 ఆదాయ, 77 కుల, ఇతర అన్ని రకాల సర్టిఫికెట్లకు 205 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఏఓ పద్మభూషన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నల్లపరెడ్డిపల్లి సర్పంచ్ హరి, అనంతంపల్లి సర్పంచ్ రామ్మోహన్ నాయుడు, మండల ప్రత్యేక అధికారి రంగరాజులు, సెక్రటరీ సుబ్బరాయుడు, ఆర్ఐ చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో రారాజు సీఎం వైఎస్ జగన్

లక్కిరెడ్డిపల్లి : సంక్షేమంలో రారాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జెడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని దప్పేపల్లె, పందిళ్లపల్లె గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉదయ్ శంకర్ రాజు, ఎంపీడీఓ వెంకటరమణారెడ్డి, ఆర్ఐ సమ్మత్ ఖాన్, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ సుబ్బమ్మ, మహేంద్ర బాబు, వెంకటనారాయణ రెడ్డి, జేసీఎస్ లక్ష్మినారాయణ, ఉప సర్పంచ్ నరేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోరిన వెంటనే ధృవీకరణ పత్రాలు

రాయచోటి అర్బన్ : ప్రజలు కోరిన వెంటనే అక్కడికక్కడే ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడమే జగనన్న సురక్ష పథకం మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. గురువారం ఎస్ఎన్‌కాలనీలో సాయిబాబాగుడికి సమీపంలో జగనన్న సురక్షణ సభను నిర్వహించారు. ఎస్ఎన్‌కాలనీకి అదనంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని మంజూరు చేయాలంటూ స్థానిక వైఎస్ఆర్‌సీపీ నేత కోడి శ్రీనివాసులురెడ్డి నేతృత్వంలో పలువురు మహిళలు మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రహిమాన్, కమిషనర్ గంగాప్రసాద్, ఆర్ఐ మల్లికార్జున, డీఈ సుధాకర్‌నాయక్, ఏఈ క్రిష్ణారెడ్డి, మున్సిపల్ అధికారులు మాసూమ్ బాషా, సుబ్బరాయుడు, కౌన్సిలర్ మిట్టా గీతావాణి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పేదలకు వరం

రామాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేద బలహీన బడుగు వర్గాలకు వరంలాంటిదని జెడ్పీటీసీ వెంకటరమణ, వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ సూర్యానారయణపురం, బండపల్లి పంచాయతీ వెంకట్‌రెడ్డిగారిపల్లెల్లోని గ్రామ సచివాయాలలో గ్రామ సర్పంచ్‌లు లక్ష్మిదేవి, ఎంపీటీసీల ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి సుస్మిత పర్యవేక్షణలో గ్రామ సభలు నిర్వహించారు. అక్కడిక్కడే అధికారులు గ్రామాలకు వచ్చి ధృవీరణ పత్రాలను అందజేయడం దేశంలో ఎక్కడా లేదని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డిలు అన్నారు. కసిరెడ్డిగారిపల్లెలో 208, బండపల్లిలో 194 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.



రామాపురం మండలం వెంకటరెడ్డిగారిపల్లెలో..



లక్కిరెడ్డిపల్లె: సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

లబ్ధిదారులకు వరం

చిట్వేలి : ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకం లబ్ధిదారులకు వరంలాంటిదని తహసీల్దార్ శిరీషా పేర్కొన్నారు. గురువారం సి.కందులవారిపల్లి, తిమ్మయ్యగారిపల్లి గ్రామ సచివాలయాలలో జగనన్న సురక్ష పథకం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ధృవ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు జయరామిరెడ్డి, రామాంజుల నాయుడు, సుబ్బరాయుడు, వెంకటరమణ, ఎంపీడీఓ శివరామిరెడ్డి, పంచాయతీల విస్తరణాధికారి రమణయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం : గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించిందని తహసీల్దారు లక్ష్మీదేవి, ఎంపిడీఓ జవహర్‌బాబు తెలిపారు. సిద్దవటం మండలంలోని వంతాటిపల్లె గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. కుల ,ఆదాయ, తదితర సర్టిఫికెట్లు మంజూరు కావడంతో వాటిని తహసీల్దారు, ఎంపీడీఓ ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ పులి రామ్‌సింగ్, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ జయలక్షుమ్మ, ఎంపీటీసీ గుడ్డివాండ్ల నాగిని తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

సుండుపల్లె(రాజంపేట) : సుండుపల్లె పంచాయతీలోని పత్తివాండ్లపల్లె గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆరంరెడ్డి కుటుంబాన్ని జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పరామర్శించారు. ఆరంరెడ్డి తండ్రి సుబ్బారెడ్డి మృతి చెందారు. ఆయన పార్థివదేహానికి ఆకేపాటి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పోలిమురళీ, రామ్మోహన్ నాయుడు, దాసరి పెంచలయ్య, సానిపాయి రమణ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

ఓబులవారిపల్లె : వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కె.నరసారెడ్డి మృతదేహానికి గురువారం ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు ఆర్.ధనుంజయ్‌రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పంజం సుకుమార్ రెడ్డి, వత్తలూరు సాయికిషోర్ రెడ్డి, టంగుటూరి కృష్ణారెడ్డి, గురివిరెడ్డి, ఎంపీటీసీ రోహిణీ, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



రాజంపేట : ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి ఆదేశంతో చక్రధర్‌కాలనీలోని యూపీపీ పాఠశాల విద్యార్థులకు దుప్పట్లను అన్నమాచార్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.స్వర్ణలత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు చేయూత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వీరయ్య, ఎస్ఎస్ఎస్ ప్రతినిధులు ద్వారకనాథరెడ్డి, ప్రదీప్‌కుమార్, ఉపాధ్యాయులు కె.శ్రీనివాసులు, శ్రీకన్య, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రావణి, అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను ఉద్యమంలా చేపట్టాలి

రాయచోటి : ఉద్యమంలా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టాలని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాయచోటిలోని ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఆర్డీఓ రంగస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జగనన్న సురక్ష కార్యక్రమ సమీక్షలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా ఏయే గ్రామాల్లో జగనన్న సురక్ష క్యాంపులు ఎన్ని పూర్తి చేశారు. ఎలాంటి సమస్యలు వచ్చాయి. వాటి పరిష్కారం, మిగిలిన వాటిని పరిష్కరించకపోవడానికి కారణాలు తదితర అంశాలపై ఆయన అధికారులతో ఆరా తీశారు. సాధారణ ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం వరంలా మారిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం పూర్తయితే ఎక్కడా సమస్యలు కనపడకూడదు, వినపడకూడదన్నారు. సబ్సిడీ వేరుశనగ, కంది విత్తనాలు అవసరమైన రైతులకు అందేలా కృషి చేద్దామన్నారు. అసైన్‌మెంట్ కమిటీ భూములు, చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. గల్ఫ్‌కు వెళ్లిన వారితో ఈకేవైసీ సమస్యల పరిష్కారానికి మార్గం చూపాలన్నారు.



ఐఎఫ్ఎస్ ర్యాంకర్ భువనేశ్వర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ఐఎఫ్ఎస్ ర్యాంకర్‌కు అభినందన

పర్యావరణ చట్టాలను పటిష్టంగా అమలు చేసినప్పుడే సమాజానికి మంచి చేసిన వారవుతారని ఐఎఫ్ఎస్ ర్యాంకర్ నారా భువనేశ్వర్‌కు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. గురువారం రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో అఖిల భారత ఫారెస్టు సర్వీసు పరీక్షల్లో జాతీయ స్థాయిలో 31వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకు సాధించిన నారా భువనేశ్వర్‌ను శ్రీకాంత్ రెడ్డి రెడ్డి ఘనంగా సన్మానించారు. సివిల్ సప్లయ్స్ రాష్ట్ర డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, నారా భువనేశ్వర్ దంపతులు, ప్రముఖ వైద్యుడు రేవూరి ధరణి కుమార్, మల్లూరు రెడ్డి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి



నరసింహులు

చిట్వేలి : తిమ్మయ్యగారిపల్లెలో ఉపాధికూలీ పని చేస్తూ సంఘటి నరసింహులు (42) మృతి చెందినట్లు ఏపీఓ చంద్రకళ తెలిపారు. గురువారం అరుంధతివాడకు చెందిన నరసింహులు ఉపాధి పని చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని, వెంటనే చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా గుండెపోటుతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారన్నారు. సమాచారం తెలుసుకున్న ఏపీఓ చంద్రకళ, ఈసీ ఓబులేసు, సిబ్బంది సులోచనమ్మ, నరసింహులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

రాయచోటి : అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో ఆర్డీఓ రంగస్వామితో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలోని పేద కుటుంబంలో జన్మించి భారతదేశ ఉప ప్రధాని పదవి చేపట్టి దేశ ఔన్నత్యాన్ని బాబు జగ్జీవన్ రామ్ చాటి చెప్పారన్నారు. ఆయన చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, సివిల్ సప్లయిస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఎంపీడీఓ మల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

న్యాయవాదుల పరిరక్షణకు చట్టాన్ని అమలు చేయండి

లక్కిరెడ్డిపల్లె : న్యాయవాదులపై జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించడానికి న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని తక్షణం అమలు చేయాలని భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. లక్కిరెడ్డిపల్లెలోని కోర్టు ప్రాంగణంలో సీనియర్ న్యాయవాది చెన్న కృష్ణయ్య అధ్యక్షతన న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ కక్షిదారుల మధ్య కేసులను కోర్టులో వాదన చేస్తున్నందుకు న్యాయవాదులను వ్యక్తిగతంగా కక్షిదారులు చూస్తూ వారిపై దాడులు చేయడం సరియైన పద్ధతి కాదని, అందుకే న్యాయవాదుల పర్యవేక్షణకు ప్రత్యేక చట్టం రక్షణ అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న డెత్ బెనిఫిట్ మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇవ్వాల్సిన రూ. 30 కోట్లు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డెత్ బెనిఫిట్‌ను పెంచాలన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కోర్టు భవనాలకు నిధులు మంజూరు చేయాలని, కోర్టులో న్యాయవాదులు అందరికీ మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్, బివి రమణ, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎల్ కన్వీనర్, కో–కన్వీనర్‌ల ఎన్నిక

లక్కిరెడ్డిపల్లె భారత న్యాయవాదుల సంఘం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ కన్వీనర్లుగా న్యాయవాదులు రాజ్ కుమార్, డివి రమణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈశ్వర్ తెలిపారు.

ఆణిముత్యాలకు ప్రోత్సాహకాలు



నగదు ప్రోత్సాహం అందిస్తున్న ఉపాధ్యాయులు

చిట్వేలి : పదిలో ప్రతిభ చూపిన ఆణిముత్యాలకు చిట్వేలి హెల్ప్‌లైన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2022–23 విద్యా సంవత్సరానికి 10వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు ప్రోత్సాహకాన్ని సీహెచ్‌సీ సభ్యుడు ఒకరు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ కోదండనాయుడు, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్, గాడి ఇంతియాజ్ అహ్మద్, మన్నూరు భాస్కర్ రెడ్డి, శంకర్, వరుణ్ కుమార్ రాజు, సురేష్, సుబ్రమణ్యం, ఇలియాస్, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మామిడి చెట్లకు గిరాకీ



మామిడి చెట్లను ఎగుమతి చేస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలో నర్సరీలలో మామిడి చెట్లకు గిరాకీ పెరుగుతోంది. ఎండలు తగ్గి వాతావరణం వర్షాలు పడుతుండటంతో రైతులు మామిడి చెట్లు నాటడానికి ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా మామిడి చెట్లను ఈనెలలో నాటితే వచ్చే వేసవి కాలానికి బాగా పెరుగుతాయి. ప్రస్తుతం ఎండల తగ్గి వాతావరణం అనుకూలిస్తుండటంతో రైతుల పొలాలను సిద్ధం చేసి చెట్లు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని పలు నర్సరీల్లో ఇతర ప్రాంతాల నుంచి రకరకాల మామిడి అంట్లు మొక్కలు దిగుమతి చేసుకుంటారు. అలాగే ఇక్కడ కూడా కొన్ని అంట్లను తయారు చేస్తారు. మొక్కల ఎత్తును బట్టి 100 రూపాయల నుంచి 160 రూపాయల వరకు నర్సరీ కేంద్రాలు అమ్ముతున్నారు. ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు మామిడి మొక్కలు ఎగుమతి చేస్తున్నారు. ముఖ్యంగా మామిడి మొక్కలతోపాటు అన్ని రకాల మొక్కలు రైతులు తీసుకుని వెళుతుంటారు. వీటికి తోడు గట్లలో నిమ్మ, ఉసిరిక, సపోట, జామ వంటి ఫలాల చెట్లు కరివేపాకు, బిరియానీ ఆకు వంటి చెట్లతోపాటు క్రోటన్‌చెట్లు, పూలచెట్లు అమ్మకాలకు అందుబాటులో ఉంచారు.

పెంపుడు జంతువుల పోషణలో జాగ్రత్తలు తీసుకోవాలి



కుక్కపిల్లలకు టీకా వేస్తున్న రాజంపేట సంచాలకులు డా.ప్రతాప్

రాజంపేట : రాజంపేట పశుసంవర్ధకశాఖ డివిజన్ కార్యాలయం, ప్రాంతీయ పశువైద్యశాలలో గురువారం ప్రపంచ జూనొసిస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసంచాలకులు ప్రతాప్ మాట్లాడుతూ పశుపక్షాదుల నుంచి మనుషులకు కొన్ని వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. వాటి గురించి అవగాహన అవసరమన్నారు. పశువుల నుంచి మసూచి, రేబిస్, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్, క్షయ, ఫైలేరియాస్, హైడాటడోసిస్ మొదలైన వ్యాధులు, గొర్రెలు, మేకల నుంచి రేబిస్, సాల్మోనెల్లోసిస్ వంటి వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. కుక్కల పిల్లల నుంచి లెప్టోస్పైరోసిస్, లార్వామైగ్రాన్స్, కాట్‌స్క్రాచ్ ఫీవర్, పందుల నుంచి మెదడువాపు, గాలికుంట, గుర్రాల ద్వారా ఇన్‌ఫ్లూయిజా ,గ్లాండర్స్, కోళ్ల పక్షుల నుంచి ఇన్‌ఫ్లూయిజా, క్లమీటిడియోసిస్ వంటి వ్యాధులు మనుషులకు సంక్రమించే ప్రమాదం ఉందన్నారు.

చిట్వేలిలో..

చిట్వేలి : పెంపుడు జంతువుల పోషణలో యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డీఎం అండ్‌హెచ్ఓ డాక్టర్ చెన్నకృష్ణ పేర్కొన్నారు. గురువారం ఏడీకేడీ వరప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పశువైద్యశాల నందు జరిగిన జూనోసిస్ డేలో ఆయన పాల్గొన్నారు. ఇందులో తెలంగాణ వెటర్నరీ కౌన్సిల్ డాక్టర్ బిఎస్ రాముడు కూడా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కుక్కలకు చికిత్సలతోపాటు రాబిస్ వ్యాధి నిరోధక వ్యాక్సిన్లను వేశారు. పశువైద్యులు భువనేశ్వరి, వేదవతి, ఖుర్షిద్, సిబ్బంది పాల్గొన్నారు.

రేబిస్ సోకుండా టీకాలు వేయించుకోవాలి

సిద్దవటం : కుక్కల రేబిస్ వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలని సిద్దవటం పశుసంర్థక శాఖ అసిస్టెంటు డైరెక్టర్ డాక్టర్ లక్ష్మిదేవి అన్నారు. మండల కేంద్రంలోని ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబీస్ వ్యాధి సోకకుండా టీకాలను గురువారం వేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు శివశంకర్, శ్వేత, శిరీషా, ఈశ్వర్‌ప్రసాద్, సిబ్బంది క్రిష్ణ, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

చెత్తతోనూ పంచాయతీలకు ఆదాయం



ఎస్‌డబ్ల్యూపీసీని పరిశీలిస్తున్న అధికారి ధనలక్ష్మి

రాజంపేట టౌన్ : పంచాయతీల ఆదాయాన్ని పెంచుకునేందుకు సాలిడ్‌వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ (ఎస్‌డబ్ల్యూపీసీ)లు దోహదపడగలవని జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మీ తెలిపారు. మండలంలోని కూచివారిపల్లె ఎస్‌డబ్ల్యూపీసీని గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇక్కడి పంచాయతీ కార్యదర్శి నరసింహులు ఒక ప్రణాళికతో ఎస్‌డబ్ల్యూపీసీని తీర్చిదిద్దారన్నారు. ఇక్కడ తడిచెత్త, పొడిచెత్త వేరుచేసేందుకు ఎంతో అనుకూలంగా ఉందని తెలిపారు. ఈనెల 20వ తేదీలోపు అన్ని ఎస్‌డబ్ల్యూపీసీలకు చెత్తసేకరణ చేపట్టి ఎరువుల తయారీకి ఆయా పంచాయితీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తాళ్లపాక సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రం , కూచివారిపల్లెలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. డీఎల్‌పీఓ పార్వతీ, ఈఓపీఆర్డీ హరిప్రసాద్‌రెడ్డి, కూచివారిపల్లె, పంచాయతీల కార్యదర్శులు నరసింహులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆరేళ్లలోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయాలి

రాజంపేట: 0–6 వయస్సు కలిగిన పిల్లలకు ఆధార్ నమోదు చేయాలని ఇన్‌చార్జి ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ధనలక్ష్మీ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ సభాభవనంలో రాజంపేట, రాజంపేట మున్సిపాలిటీ , నందలూరు మండలాలకు చెందిన అంగన్‌వాడీ వర్కర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలకు అందిస్తున్న పోషకాహారం తల్లులకు సక్రమంగా పంపిణీ జరగాలన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ సరళాదేవి పాల్గొన్నారు.

ఘనంగా శీతల గంగమ్మ జాతర

సిద్దవటం : పార్వతీపురంలో వెలసిన శీతల గంగమ్మ జాతరలో గురువారం భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. కొందరు భక్తులు అమ్మవారికి పూజలు చేసి కోడిపుంజులు, మేకపోతులను బలిచ్చి మొక్కుబడులను తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి మేడా మధుసూధన్‌రెడ్డి, రాజంపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆకేపాటి అనీల్‌కుమార్‌రెడ్డి, ఏకుల రాజేశ్వరీరెడ్డి, నందలూరుకు చెందిన శివరామరాజు, స్థానిక ఎంపీటీసీలు శివయ్య, లక్ష్మీరెడ్డిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ప్రతిమను ఊరేగింపుగా గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, సిద్దవటం ఎస్ఐ తుసీ నాగప్రసాద్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.



పూజలందుకున్న శీతల గంగమ్మ

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

పీలేరురూరల్ : రైతులు మామిడి సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు అన్నారు. మామిడి పంట కోత అనంతరం తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై గురువారం తలపులలో మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కోత అనంతరం మామిడి కొమ్మలు కత్తిరించాలన్నారు. తద్వారా సూర్యరశ్మి చెట్టుకు తగిలి ఆరోగ్యంగా ఉంటాయని, చీడపీడలు దరి చేరవని తెలిపారు. వచ్చే ఏడాది నాణ్యమైన పంటదిగుబడి లభిస్తుందని చెప్పారు. సమావేశంలో హెచ్ఎం సుకుమార్‌రెడ్డి, బోదేషా, జయబ్బనాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగాలను భర్తీ చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏఐవైఎఫ్ నేతలు

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.ఎల్.వెంకటేష్, జక్కల వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. తమ సంఘం రాష్ట్రకమిటీ పిలుపు మేరకు గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. భర్తీ చేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామంటూ వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నేతలు చరణ్, షాహిద్, వెంకట్, ప్రభుతోపాటు నిరుద్యోగులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిరసన

కడప అర్బన్ : కాంట్రాక్ట్ ఉద్యోగుల తరహాలోనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఏపీ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం నాలుగవరోజున కడప రిమ్స్ ఓపీ విభాగం ముందు గంటసేపు మోకాళ్లపై కూర్చుని నిరసన చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.